

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 322 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 1-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## కరువు నేలపై కొత్త చరిత్ర..

**ఒంగోలు, ఆగస్టు 31 (వన్‌నేషన్):** 'శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయల్దేరిన కృష్ణమ్మ.. చెన్నకేశవుడు కొలువై ఉన్న మార్కాపురం నేలకు హారతి ఇస్తోంది. కరువు నేలకు కృష్ణమ్మను తెచ్చాం. ఇదీ మా నిబద్ధత' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తరాలుగా నష్టపోయిన ఈ ప్రాంతాన్ని ఆదుకునే అవకాశాన్ని భగవంతుడు తనకిచ్చాడని ఒకింత భావోద్వేగంతో అన్నారు. వెలిగొండ.. బంగారుకొండ అని.. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు. కృష్ణమ్మ నీటినే కాక నల్లమల సాగర్ (వెలిగొండ రిజర్వాయర్)కు గోదావరి జలాలను కూడా తెస్తామని ప్రకటించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా.. ప్రత్యేకించి ప్రస్తుత మార్కాపురం జిల్లాతోపాటు నెల్లూరు, కడప జిల్లాల పరిధిలో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టు తొలి దశను దోర్నాల మండలం గంటావానిపల్లి వద్ద ముఖ్యమంత్రి సోమవారం జాతికి అంకితం చేశారు. సొరంగ మార్గాల ద్వారా బిరబిరా వచ్చిన కృష్ణమ్మకు ఫీడర్ కాలువలో శాస్త్రోక్తంగా జలహారతి ఇచ్చారు. కాలువ నీటిలో దిగి పసుపు, కుంకుమ, చీర సమర్పించి.. పూలుజల్లి హారతి పట్టారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పైలాన్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత నిర్వహించిన భారీ బహిరంగ సభలో

4లో



## కేసీఆర్ రాజీనామా చెయ్!

- కుటుంబమంతా కలిసి లక్ష కోట్లు దోచుకున్నరు - వెయ్యి రోజుల్లో గంటైనా పేదలకు కేటాయించావా? - దినాలకు వెళ్తవు.. మనవడికి దెబ్బ తగిలితే పోతవు - అల్వాల్ టిమ్స్‌కు మాజీ సీఎం అంజయ్య పేరు - ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు - వరంగల్ టిమ్స్‌కు జయశంకర్ పేరు: సీఎం ప్రకటన - మూసీపై మూసారాంబాగ్ కొత్త వంతెన ప్రారంభం

**అంబర్‌పేట, ఆగస్టు 31 (వన్‌నేషన్):** దేశంలో ఎక్కడైనా ప్రభుత్వం వైఫల్యం చూస్తాం కానీ తెలంగాణలో ప్రతిపక్షం తన పాత్ర పోషించడంలో విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తన బాధ్యతల్లో పూర్తిగా ఫెయిల్ అయ్యారన్నారు. ఆయన ఎమ్మెల్యేగా వెయ్యి రోజుల్లో కోటీ పాతిక లక్షల రూపాయల జీతం తీసుకున్నారని, ఆయన భద్రత, ఇతర అవసరాలకు ప్రభుత్వం వెయ్యి రోజుల్లో రూ.21 కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. ఆయన ప్రజల సొమ్ము పందికొక్కులా మెక్కి ఒక్క రోజైనా వారికోసం బయటకు రాలేదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా విఫలమైన కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మూసీ నది మీద మూసారాంబాగ్ వద్ద రూ.52 కోట్లతో

4లో

### రాజ్యసభ సభ్యులు డాక్టర్" కె. లక్ష్మణ్ చేతుల మీదుగా

## ఈశ్వరప్ప హోమియోపతి హాస్పిటల్ ఘన ప్రారంభం



**హైదరాబాద్, ఆగస్టు 31 (వన్‌నేషన్):** హైదరాబాద్ చిక్కడపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈశ్వరప్ప హోమియోపతి హాస్పిటల్‌ను రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ చేతుల మీదుగా సోమవారం ఘనంగా ప్రారంభించారు. డాక్టర్ దండేపు బసవానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్,ఆర్. కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు యం. అనిల్‌కుమార్ యాదవ్, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మురళి గోపాల్, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, సీపాల్ మధుకర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, మురళి శ్రీనివాస్ తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.అలాగే డా. ఎన్. లింగరాజు, ప్రొఫెసర్ డా. జి. చంద్రశేఖర్‌రావు, డా. మధు వరణాసి, ఎం.ఎన్. రాజు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దండేపు బసవానందం మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన హోమియోపతి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులు ఆసుపత్రి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలనకు 1000 రోజులు

- రైతు సంక్షేమానికి ప్రాధాన్యం:మహేశ్‌గౌడ్ - కాంగ్రెస్ విజయాలను చూసి బీఆర్ఎస్‌కు భయం పట్టుకుంది: పొన్నం, అడ్లూరి



**హైదరాబాద్, ఆగస్టు 31 (వన్ నేషన్):** రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ వెయ్యి రోజుల పండుగలో విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. రైతులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చి రూ.2లక్షల వరకు పంట రుణాల మాఫీ ద్వారా దాదాపు 25.35లక్షల మంది రైతులకు రుణ విముక్తి కలిగిస్తూ రూ.20వేల కోట్లకు పైగా నిధులు విడుదల చేసిందన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12వేలకు పెంచి, ఇప్పటివరకు రూ.36వేల కోట్లు అందించామని తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.1.75లక్షల కోట్లు ఖర్చు చేసి రికార్డు సృష్టించామని, సన్న వడ్ల బోన్‌సకు రూ.4 వేల కోట్లు, ఉచిత విద్యుత్తుకు రూ.30 వేల కోట్లు, రైతు బీమాకు రూ.3,500 కోట్లు కేటాయించి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశామని స్పష్టం చేశారు. గృహజ్యోతి కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500కే ఎల్పీజీ సిలిండర్, 16.32 లక్షల కొత్త రేషన్ కార్డులను జారీ చేశామన్నారు. యువతకు ఉపాధి, విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ 70 వేలకు పైగా ప్రభుత్వ నియామకాలు చేపట్టామని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. బీసీ కులగణన చేపట్టి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించామని.. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో
కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై
అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని
అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.




9948222240

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్స్‌ను వైసీపీ అడ్డుకోవడం దుర్మార్గం

## జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



హైదరాబాద్, ఆగస్టు 31 (వన్‌నేషన్): స్థానిక ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తెస్తున్నది కూటమి ప్రభుత్వం ఐతే బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా చేసేందుకు కుట్రలో భాగంగా వైసిపి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయటం అత్యంత దుర్మార్గం అని, ఏకంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఆపేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారని బిసి లకు అన్యాయం చేసే వైనం సరైది కాదని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు అన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్లు పై వైసీపీ కోర్టుకు వెళ్లి బీసీలకు అన్యాయం చేయాలనే ప్రయత్నం చెట్టు కొమ్మమీద కూర్చొని కొమ్మను నరుక్కోవడం లాంటిదని ఇది సరైన విధానం కాదని హేతువు పలికారు. వై సి పి అధికారంలో ఉన్నప్పుడు నాబీసీ నావన్సి నావన్సీ, నామైనార్టీ అని ప్రగల్బలు పలికి నేడు కూటమి ప్రభుత్వం ఇస్తున్న 34% బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం ఏమాత్రం సమంజసం కాదని జాతీయ నరసింహారావు అన్నారు. గత వైసిపి ప్రభుత్వం 2019లో బీసీ రిజర్వేషన్ 24 శాతానికి తగ్గించటం ద్వారా అప్పట్లో 16800 మంది బీసీలకు అన్యాయం జరిగిందని వాపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జీవో నెంబర్ 76 తీసుకొచ్చి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. 559, 560 జీవోల ద్వారా బీసీ రిజర్వేషన్ 34 శాతం నుండి 24.15 శాతానికి తగ్గించిన ఘనత వైసిపీకే దక్కుతుందన్నారు. బీసీలకు అన్యాయం చేయటానికి ప్రయత్నం చేస్తే రాబోవు ఎన్నికలలో బీసీల సత్తా ఏమిటో కూడా తెలియ చెప్పడానికి బీసీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వారిలో అద్దంకి రవీంద్రనాథ్ కొండూరు అంకమ్మరావు ఎం ఎస్ వి సుబ్బారావు మార్టూరు వీర రాఘవులు తదితరులు ఉన్నారు.

# గాంధీ, బసవతారకం ఆస్పత్రుల వద్ద పేదలకు 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ అన్నదానం




ఎల్బీనగర్, ఆగస్ట్ 31/ వన్ నేషన్ : గాంధీ, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రుల వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి రెండు చోట్ల సుమారు వెయ్యి మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. టీటీడీ దేవస్థానం మాజీ ఎల్ఏసీ మెంబర్, శ్రీమాన్ గ్రూప్ ఎండీ ఐత అనూప్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# చంపాపేట్‌లో ఘనంగా అక్రిష్ ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్స్



హైదరాబాద్, ఆగస్టు 31 (వన్‌నేషన్): చంపాపేట్‌లో నూతనంగా అక్రిష్ ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్స్ నూతన షోరూమ్ ప్రారంభోత్సవానికి జబర్దస్త్ టీం హాజరైయ్యారు. ముందుగా అక్రిష్ ఫర్నిచర్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. మా వద్ద ఆధునిక జీవనశైలికి అనుగుణంగా వివిధ రకాల నాణ్యమైన ఫర్నిచర్, ఆకర్షణీయమైన ఇంటీరియర్ సేవలను ఒకే చోట అందుబాటులోకి తీసుకువచ్చారు.

అదేవిధంగా వినియోగదారుల అభిరుచులకు తగ్గట్టుగా నాణ్యతతో కూడిన ఫర్నిచర్‌ను అందించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇళ్లకు, కార్యాలయాలకు అవసరమైన ఆధునిక డిజైన్లతో కూడిన ఫర్నిచర్‌తో పాటు ఇంటీరియర్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. చంపాపేట్ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్, ఇంటీరియర్ సేవలు అందించడంలో అక్రిష్ ఫర్నిచర్ అండ్ ఇంటీరియర్స్ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ టీం చలాకీ చంటి, చిత్రం శీను, పంచ్ ప్రసాద్, నాగిరెడ్డి బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# బోరబండలో పాత్రికేయుల సమావేశం



హైదరాబాద్, ఆగస్టు 31 (వన్‌నేషన్): అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం వేముల లక్ష్మణ్, జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో సోమవారం విముక్తా జాతి దినోత్సవం డి.ఎన్.టి ఈ సందర్భంగా చిత్తారమ్మ పెద్దమ్మ టెంపుల్ దగ్గర అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ముఖ్య కార్యాలయం దగ్గర, వడ్డెర కుల జెండా ఎగరేసి డీఎన్టిలో కలిపినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బోరబండ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలుపుతూ సంబరాలు జరుపుకున్నాము భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం దీనిని అధికారికంగా జరుపుతుంది, దీన్ని భారతదేశం అంతటా జరుపుకుంటారు. బ్రిటీష్ వలస పాలకుల అమలు చేసిన, మొత్తం సమాజాలను అన్యాయంగా పుట్టుకతో నేరస్తులుగా ముద్ర వేసిన 1871 నాటి అణచివేత క్రిమినల్ చట్టాన్ని రద్దు చేసిన వార్షికోత్సవం ఇది సూచిస్తుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేముల లక్ష్మణ్ జాతీయ అధ్యక్షులు అఖిలభారత వడ్డెర సంఘం పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వేముల తిరుమల దేవి వేముల శ్రీనివాస్ వేముల వీరేశం ఆలకుంట్ల శైలేందర్ బందర్ యాదయ్య వేముల సత్యం వరికుప్పల శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ మొక్కల శ్రీనివాస్ మక్కల గోపీనాథ్ దండుగుల సమ్మయ్య పిట్ల వీరస్వామి వల్లపు సారంగపాణి వల్లపు వెంకటేష్ మహేష్ బి వెంకటేశ్వర్లు ఉమా పద్మ బల్లపు వెంకటేష్ ఎత్తిరి కృష్ణ కుంచాల వేణు ఆలకుంట్ల గోపి ఉప్పల శ్రీనివాస్ వేణు నాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం సభ్యులు అందరూ స్థానిక ప్రజలు పాల్గొని జయప్రదం చేశారు

# ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు..

## 157.3 కోట్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన



ఎమ్మిగనూరు, ఆగస్టు 31 (వన్‌నేషన్): స్వర్గీయ బి.వి. మోహన్ రెడ్డి గారి చిరకాల స్వప్నాన్ని సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి. ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు 24 గంటల స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న మాజీ మంత్రివర్యులు స్వర్గీయ శ్రీ బి.వి. మోహన్ రెడ్డి గారి చిరకాల స్వప్నాన్ని సాకారం చేసే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఎమ్మిగనూరు పట్టణంలోని శ్రీనివాస్ టాకీస్ సర్కిల్ వద్ద 157.3 కోట్ల విలువైన సమగ్ర తాగునీటి సరఫరా మెరుగుదల పథకానికి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజారోగ్య మరియు పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో, గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి ఎమ్మిగనూరు పట్టణానికి తాగునీటిని సరఫరా చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు. UDIF Tranche-II (2024--25) కింద డీసీడీ రుణ సహాయంతో ఈ పథకం అమలు కానుంది. ఈ పనులను NCC Limited, హైదరాబాద్ సంస్థ చేపట్టనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు 24 గంటల నిరంతర, స్వచ్ఛమైన తాగునీరు అందించడం తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఈ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారానికి బాటలు వేస్తుందని అన్నారు. "ఎమ్మిగనూరు అభివృద్ధికి మూడు అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. మొదటిది ప్రతి ఇంటికీ 24 గంటల తాగునీరు, రెండవది రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, మూడవది ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు ద్వారా స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడం" అని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఎమ్మిగనూరు చేనేత రంగానికి మరింత ప్రోత్సాహం అందించి, చేనేత కార్మికులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ పార్క్ కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మైనారిటీ కాలనీకి వెళ్లి తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ మసీదులో ప్రార్థనల్లో పాల్గొని, ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, NTR భరోసా పెన్షన్లు, దీపం పథకం, స్త్రీ శక్తి ఉచిత బస్సు తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా కార్యరూపంలోకి తీసుకువస్తున్నాం. మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి చూపించడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. గురప్ప యాదవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మరియు సభ్యులు, పట్టణ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గామాత దేవాలయం వార్షికోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు



లింగోజిగూడ, ఆగస్టు 31 (వన్‌నేషన్): లింగోజిగూడ డివిజన్ పరిధిలోని తపోవన్ కాలనీలోని శ్రీ దుర్గామాత దేవాలయంలో శివ పంచాయతన పంచమూర్తి అంజనేయస్వామి గణపతి, నాగమాత దేవాలయ శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీదేవి రెడ్డి సుధీర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తలసేమియా వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

**- బాధిత చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక - సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ.విజయ్‌బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్**




**ఖమ్మం, ఆగస్టు 31 (వన్‌నేషన్):** చిన్నారుల



చిరునవ్వుల వెనుక దాగి ఉన్న బాధను గుర్తించడం.. వారి కళ్లలోని కన్నీటిని తుడిచి ఆశల వెలుగులు నింపడం.. రక్తం కోసం ఎదురుచూసే తలసేమియా చిన్నారులకు జీవితంపై భరోసా కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని, తలసేమియా కేవలం ఒక కుటుంబ సమస్య కాదని, సమాజం మొత్తం స్పందించాల్సిన మానవీయ సమస్య అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మం నగరంలోని కోణార్క్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ. విజయ్‌బాబు మాట్లాడుతూ... తలసేమియా వ్యాధి నిర్మూలనకోసం విస్తృత అవగాహనతో సామాజిక ఉద్యమం అవసరం అన్నారు. ఒక్క రక్తపు చుక్క.. ఓ చిన్నారి జీవితానికి ఆశాకిరణం అన్నారు. తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా తీసుకొని పనిచేయాలని, బాధిత చిన్నారులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అని కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాన్ని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.

**పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం :**

సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా 16 ఏండ్లుగా తలసేమియా చిన్నారుల కోసం సేవలు అందించడం గొప్ప విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు.

పిల్లలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ... తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందించడం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబుల్ క్రిష్ణ, ప్రముఖ జర్నలిస్ట్ నెల్లూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మన భారతీయ సంస్కృతి చాలా గొప్పది

**- డా.వ్యాస కృష్ణ (యుగండా) తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ నిర్వహణలో**



**హైదరాబాద్, ఆగస్టు 31 (వన్‌నేషన్):** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శ్రావణ సౌరభాలు కదంబ కార్యక్రమాన్ని రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. యువ కళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ సభాధ్యక్షత వహించగా

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.వ్యాస కృష్ణ మాట్లాడుతూ సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాక,కళా కారులను ప్రోత్సహిస్తూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని,మన సంస్కృతి చాలా గొప్పదని, శ్రావణ మాసం లో ఇలాంటి భిన్న మైన కార్యక్రమాన్ని నిర్వహించడం అనేది తాను మొదటిసారిగా చూస్తున్నానని, ఇతర సంస్థలు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. తరంగిణి మ్యూజిక్ అండ్ డాన్స అకాడమీ చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించారని, శ్రీమతి వినుత, ప్రీతి,రవి శంకర్,రాధా రాణి అద్భుతంగా పాటలు పాడారని, ఆ పాటలు వింటూ తాను మైమరచిపోయానని అన్నారు.అనంతరం మోహనకృష్ణ ,సుబ్రమణ్యం,రమణ, L.S R మూర్తి,,రామచంద్ర మూర్తి తమ హాస్య వల్లరితో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు.అనంతరం కళాకారులను సత్కరించి జ్ఞాపికలు అందచేశారు.ఈ కార్యక్రమానికి బుర్రా మోహనకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా , తత్వ ఆకాడెమి ,తరంగిణి సంస్థ సహకారంతో ఈ కార్యక్రమము నిర్వహించారు.

# క్రీడోత్సవాలకు బిఆర్ఆర్ ట్రస్ట్ అండ

**-డ్రగ్స్ కు దూరంగా ఉండాలి - భవిష్యత్తు చక్కదిద్దుకోవాలి - క్రీడాకారులు నైపుణ్యత చాటుకోవాలి**



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం (వన్ నేషన్ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ఉప్పరి గూడా డ్రగ్స్ అంతం మన పంతం అనే నినాదం తో ముందుకు వెళ్తున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పరి గూడా లో వాలీబాల్ జాతీయ క్రీడ ఉత్సవాలు ప్రారంభం చుకొని గత నెల రోజుల నుంచి బి ఆర్



ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యార్థినీలు క్రీడల నైపుణ్యత కోసం పెంపొందించేందుకు క్రీడలు నిర్వహిస్తూ క్రీడల వల్ల యువత ఎంతో తోడ్పాటు ఇస్తుందని క్రీడల వల్ల మనం ప్రతిష్టంగా బలోపేతంగా శారీరకంగా బలంగా దృఢత్వంగా కావాలని క్రీడలు నిర్వహిస్తూ రేపు రాబోయే రోజుల్లో యువత మునుముందుకు వెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలని తల్లిదండ్రులను గౌరవించే విధంగా ఉండాలని అందుకే బిఆర్ఆర్ లక్ష్యం ఆయన తెలిపారు. క్రీడా రంగానికి మైదానం ఏర్పాటు చేసే విధంగా కూడా చూస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేస్తున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి మంచాల మండలం పి సీ తండా కైవసం 51 వేయి, ద్వితీయ బహుమతి యాచారం మండలం చింతపట్ల 31 వేయి, తృతీయ బహుమతి ఇబ్రహీంపట్నం సీతారాంపేట్ నాలుగో బహుమతి అబ్దుల్లాపూర్ మెట్టు కైవసం చేసుకుని విద్యార్థిని విద్యార్థులు చైర్మన్ బూడిద రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘుమా రెడ్డి, ఏడుకొండలు, ఉప్పరిగూడ సర్పంచ్ శ్రీవేణి నందకుమార్, ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, సుశీల, పోల్కంపల్లి మాజీ ఎంపీటీసీ మంగా రవీందర్, బూడిద నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐత అనూప్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా సేవ




**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్ , ఆగస్టు 31:** గాంధీ, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రుల వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు, వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి రెండు చోట్ల సుమారు వెయ్యి మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు. టీటీడీ దేవస్థానం మాజీ ఎల్‌ఏసీ మెంబర్, శ్రీమాన్ గ్రూప్ ఎండీ ఐత అనూప్ చక్రవర్తి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు, వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు. సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# 60 మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



**ఎల్బీనగర్ ప్రతినిధి, వన్ నేషన్, ఆగస్టు 31:** ఇతర పార్టీలకు చెందిన 60 మందికి పైగా యువకులు బీఆర్ఎస్‌లో చేరిక ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిన యువకులు. ఎల్.బి.నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన యువ నాయకులు మణికంఠ మరియు వారి మిత్రులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చైతన్యపురి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 60 మందికి పైగా యువకులు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా తోట మహేష్ యాదవ్ నూతనంగా పార్టీలో చేరిన యువకులకు స్వాగతం పలుకుతూ,బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఎల్.బి. నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో రవీంద్ర భారతి తరహా ఆడిటోరియం నిర్మిస్తాం

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్




**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్ , ఆగస్టు 31:** సంస్కార భారతి నిర్వహణలో ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతు బజార్ వద్ద పార్కులో నిర్వహించిన 150 మంది విద్యార్థులతో సంగీత నృత్యరూపకం కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. తమ సంగీతం, నృత్యంతో ప్రేక్షకులను అలరించిన చిన్నారులను మధుయాష్కి అభినందించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. రవీంద్ర భారతి తరహాలో వనస్థలిపురంలో రూ. 25 కోట్లతో ఆడిటోరియాన్ని నిర్మించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలత తెలిపారని, త్వరలో నిధులు మంజూరు చేసేలా కృషి చేస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నుంచి సహకారం అందించేందుకు కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, డివిజన్ల అధ్యక్షులు కొల్లూరు శ్రీనాథ్, గోపి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రమాకాంత్ గుప్తా, డివిజన్ మాజీ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, మకుటం సదాశివుడు, డీసీసీ ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలు స్వర్ణ మాధవి , దేరంగుల కృష్ణ, జిల్లా స్పోక్స్ పర్సన్ దాము మహేందర్ యాదవ్, కార్యదర్శులు రిజ్వాన్,నరేష్ గుప్తా, నాయకులు శశికాంత్ , ఇర్ఫాన్, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ సూలాపాణి , వెంకటాచార్య పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ చొరవతో కంపు కబేళాకు విముక్తి



తన ప్రజల సుఖంలోనే రాజు సుఖం ఉంది. తన ప్రజల సంక్షేమంలో రాజు సంక్షేమం ఉంది.రాజు తనకు నచ్చినది తనశ్రేయస్సుగా భావించకూడదు.కానీ తన ప్రజలను సంతోషపెట్టేది, తన ప్రజలకు శ్రేయస్సు కలిగించేది మాత్రం తన శ్రేయస్సుకు సంతోషానికి కారణమని భావించాలి. ఇచ్చిన హామీలను సకాలంలో పారదర్శకంగా అమలు చేసేవాడే ప్రజల నమ్మకాన్ని చూరగొని నాయకుడిగా నిలుస్తారు. ఆ కోవకు చెందుతారు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కేవలం ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం కాదు ఇచ్చిన హామీనిసాధించి చూపడం సుభాష్ ప్రత్యేకతగా చెప్పాలి.మాట తప్పని తనమే ఒక నాయకుడికి నిజమైన గౌరవం లభిస్తుందనడానికి మంత్రి సుభాష్ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత నలభై ఏళ్ళుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యకు ముగింపు పలికి అందరి మన్ననలను పొందారాయన.

బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్ల రామచంద్రపురం రూరల్ మండలం చోడవరం గ్రామంలోని కబేళాతో ప్రజలు దశాబ్దాలుగా అనేక అవస్థలు పడుతున్నారు. ఎందరో నాయకులు వచ్చారు సమస్యను విన్నారే గాని సమస్య పరిష్కారంలో శ్రద్ధ చూపించలేకపోయారు. అయితే గత శాసనసభ ఎన్నికల సమయంలో ఓటర్లు కబేళా కంపు సమస్యను మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తెచ్చారు. కంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని నాడు సుభాష్ హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో

అయితే అందరు నాయకుల మాదిరిగానే సుభాష్ కూడ తమ సమస్యను పట్టించుకోరేమోనని ప్రజలు భావించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే కబేళా సమస్యకు పరిష్కారం కనుగొనే దిశగా మంత్రి అడుగులు వేసి కంపు నుంచి ప్రజలకు విముక్తి కలిగించి అందరిచేత శెభాష్ అనిపించుకున్నారు. నాలుగు దశాబ్ధాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కబేళాను మంత్రి సుభాష్ చొరవతో అధికారులు మూసివేశారు. కబేళా నుండి వెలువడే దుర్వాసన వల్ల దాక్షారామం లోని భీమేశ్వరుడిని దర్శించే భక్తులు కూడ తీవ్ర ఇబ్బందులు పడేవారు.కబేళా ప్రాంతాన్ని శుభ్రం చేయడంతో పాటు భవిష్యత్తులో ఇక్కడ పశు వధ జరగకుండా సి.సి కెమెరాలను కూడ మంత్రి సుభాష్ ఏర్పాటు చేయించారు.

కబేలాల వద్ద పేరుకుపోయిన పశు వ్యర్థాలను, చెత్త ను జేసిబీ లతో తొలగించిన మున్సిపల్ అధికారులు, శానిటరీ సిబ్బంది. కబేలాల ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పశు వధ నిర్మూలించి, తద్వారా కంపు ను పూర్తిగా నిర్మూలించేందుకు అధికార యంత్రాంగం నడుం బిగించడంలో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. మంత్రి సుభాష్ తీసుకున్న చొరవతో కబేళా నిర్వహకుడు యోషయా.కబేళాను మూసివేస్తామని అంగీకరించడంతో 40 ఏళ్ల నాటి కబేల సమస్య కు మోక్షం కలుగనుంది.

అంతేకాకుండా కబేళా పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు డైరీ ఫామ్ ఏర్పాటుకు మంత్రి హామీ ఇచ్చారు.దశాబ్ధాలుగా ఎవరూ చేయలేని పనిని మంత్రి వాసంశెట్టి సుభాష్ సాధ్యం చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్ధాల సమస్యకు తెరపడడంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరిగింది.

# సెక్రటేరియట్ పై ముట్టడి చేసిన మాలమహానాడు నాయకులు




**యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం, భూతం శ్రీకాంత్ ఆగస్టు 31 (వన్ నేషన్ రిపోర్టర్):** తెలంగాణ స్టేట్ రాష్ట్ర ఆధ్వర్యంలో మాలలకు జరుగుతున్న రోస్టర్ పాయింట్ ను సరి చేయాలని రాష్ట్ర మాల సంఘాల నాయకులు, జాతీయ మాల మహానాడు పిలుపుతో సెక్రటేరియట్ ముట్టడి రోస్టర్ పాయింట్ ను సరి చేయాలని చేయని యెడల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొని రోస్టర్ పాయింట్ సరి చేయని యెడల ధర్నాలు, రాస్తారోకోలు, దీక్షలు, ఒక సంవత్సరం నుండి మాలలు చేస్తూనే ఉన్నారు, గంటల రేణుక కరీంనగర్ జై తెలంగాణ మాల మహానాడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదాద్రి భువనగిరి జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి,ఆధ్వర్యంలో అలాగే యాదాద్రి భువనగిరి



జిల్లారామన్నపేట,మండలం,మాలమహానాడు యువ నాయకుడు భూతం శ్రీకాంత్, రిపోర్టర్,రోస్టర్ పాయింట్ సరిచేయని యెడల డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మాల కులానికి చెందిన మంత్రి, స్పీకర్, మాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇండ్లు ముట్టడించే కార్యక్రమం మొదలు చేస్తాం, సీఎం రేవంత్ రెడ్డి జాతీయ లేవల్ల మాలలు కాంగ్రెస్ పార్టీలో సేవలు చేస్తున్నారు, కానీ మాలలకు అన్యాయం చేస్తున్నావు, దీన్ని ఇంతటితో సరి చేయకపోతే కాంగ్రెస్ పార్టీ గద్దె దించడం ఖాయం, మాలల పంతం, కాంగ్రెస్ అంతం, జై భీమ్, జై మాల.

# కరువు నేలపై.. కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర..

(1వ పేజీ తరువాయి)

సీఎం ప్రసంగించారు. వెలిగొండకు మూడు దశాబ్దాల క్రితం తాను శంకుస్థాపన చేస్తే.. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం రూ.10,200 కోట్లకు చేరిందన్నారు. ఇప్పటి వరకు రూ.7,983 కోట్లు ఖర్చుకాగా.. అందులో 50 శాతం టీడీపీ ప్రభుత్వ కాలంలోనే చేశామన్నారు. నిర్మాణంలో అనేక ఆటంకాలు ఎదురయ్యాయని.. కొండలు అడ్డు వస్తే తొలుస్తూ.. సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు సాగామని చెప్పారు. 'చంద్రబాబు అనే నేను తొలిసారి ముఖ్యమంత్రి అయ్యాక మార్కాపురం ప్రాంతానికి వస్తే వెలిగొండ గురించి కరువు బారిన పడిన ప్రజలు చెప్పారు.

# కేసీఆర్ రాజీనామా చెయ్!

(1వ పేజీ తరువాయి)

నిర్మించిన హైలెవల్ వంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట వద్ద జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. వెయ్యి రోజుల ప్రభుత్వ పాలనపై నిరసన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ ప్రకటించిందని ప్రస్తావించారు. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం విఫలమైనట్టా? అని ప్రశ్నించారు. "వెయ్యి రోజుల్లో రూ.22.25 కోట్లు మెక్కినవ్... ఏనాడైనా పేదలు, ఆడబిడ్డలు, నిరుద్యో గులు, విద్యార్థులు, రైతులు, దళితులు, గిరిజనులు, ఆదివాసీల కోసం ఏమన్నా ఇచ్చావా దుర్మార్గుడా? నీ బంధువులు చనిపోతే దినాలకు పోతవు. నీ మనవడికి దెబ్బ తగిలితే దవాఖానకు చూడడానికి పోతవు. ప్రజల కోసం బయటకు రావా? ఇందుకో సమేనా కోట్ల రూపాయల జీతభత్యాలు ఇచ్చి తెలంగాణ నిన్ను సాకుతున్నది? పందికొక్కులా ప్రజల సొమ్ము మెక్కి ఫామ్ హౌస్‌లో పండుకుంటే అయిపోయిందా? వెయ్యి రోజులు మొఖం చాటేసిన ప్రతిపక్ష నేత దేశంలో ఎవడైనా ఉన్నడా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.



హైదరాబాద్, సెప్టెంబర్ 1 (వన్‌నేషన్): ముసారంభాగ్ పై బ్రిడ్జి నిర్మాణం పూర్తి. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇవాళే ప్రారంభం. మూసీ ప్రజల పక్షాన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు : ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్. గతేడాది వరదల సమయంలో బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్. మూసీ పై మూసారంభాగ్ లో నూతన బ్రిడ్జి పూర్తి. ఎన్నో ఏండ్ల కలను సాకారం చేసిన కాంగ్రెస్ సర్కార్.




Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**